క్లుప్తంగా

వీరన్న సన్నిధిలో జడ్జి పూజలు



కురవి: మండలకేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విత్తన తనిఖీలు కొనసాగాలి



మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ అధికారులు నిరంతరం విత్తన దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని డీఏఓ ఛత్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ డీఏఓ కార్యాలయంలో ఏడీఏ, ఏఓలతో మంగళవారం డీఏఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎం కిసాన్, విత్తనాల శాంపిల్స్ సేకరణ, రైతు బీమా, రైతుబంధు, ఎరువుల సరఫరా, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వానాకాలం సీజన్, క్రాప్‌బుకింగ్ మొదలైన అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఏడీఏలు లక్ష్మీనారాయణ, శోభన్‌బాబు, టెక్నికల్ ఏడీఏ రాజనరేందర్, ఏఓలు తిరుపతిరెడ్డి, రామారావు, రవీందర్‌రెడ్డి, కుమార్ యాదవ్, వీరాసింగ్, మురళి పాల్గొన్నారు.

భూమి హక్కు పత్రాల పరిశీలన

డోర్నకల్: గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం వినియోగిస్తున్న రైతుల భూములకు సంబంధించిన హక్కు పత్రాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. నాగపూర్ నుంచి అమరావతి వరకు ఏర్పాటు చేసే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం మండలంలోని పెరుమాళ్లసంకీస, కన్నెగుండ్ల, వెన్నారం మీదుగా కొనసాగనుంది. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వెన్నారం గ్రామపరిధిలో 67 మందికి చెందిన 29 ఎకరాలు, కన్నెగుండ్లకు సంబంధించి 46 మందికి చెందిన 97 ఎకరాల భూమికి సంబంధించి రైతుల హక్కు పత్రాలను పరిశీలించారు. బుధవారం పెరుమాళ్లసంకీస రైతుల హక్కు పత్రాలను పరిశీలించనున్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ భూసేకరణ సూపరింటెండెంట్ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ ఫిరోజ్, సీసీ నరేష్, లైసెన్స్ సర్వేయర్ భగత్ పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్‌లపై శిక్షణ

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంగళవారం 72 పాఠశాలలకు ముగ్గురు చొప్పున ఇంటర్ యాక్ట్ ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పీ) పై 96 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఉదయం, మధ్యాహ్నం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌పై, బోధనపై శిక్షణ కోర్స్ డైరెక్టర్ మధు, ప్రోగ్రామ్ సమన్వయ కర్త సదయ్య, ఎల్‌పీజీ కంపెనీ నిర్వాహకుడు జగదీష్ శిక్షణను అందించారు.

జీపీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

గార్ల: పురుగుమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం రాంపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన మాగం మోహన్ గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా నర్సరీలో మొక్కలకు నీళ్లు పెట్టేందుకు వచ్చి, పురుగుమందు తాగి, తోటి స్నేహితుడికి ఫోన్ చేసి చనిపోతున్నానని చెప్పాడు. వెంటనే స్నేహితుడు నర్సరీకి వెళ్లి క్షతగాత్రుడిని హుటాహుటిన గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ప్రథమ చికిత్స చేశాడు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వైద్యుడు పేర్కొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

నర్సింహులపేట: ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాలసాని దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పిచ్చిరాంతండాలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ నూతన ఆలయం ప్రారంభం సందర్భంగా ఆయన దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థికసాయంగా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బొల్లం రమేష్, నాయకులు రమేష్, శంకర్, సుక్యా, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పెద్దవంగర: బాధిత కుటుంబాలకు తనవంతు సాయం అందిస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం అతని దశదిన కర్మ సందర్భంగా రూ. 4,500 విలువ చేసే క్వింటా సన్న బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశాడు.

అభివృద్ధికి చిరునామా తెలంగాణ

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారిందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంపు బావితండా నుంచి అజరయ్య ఫంక్షన్ హాలు వరకు బతుకమ్మలు, బోనాలతో మహిళలు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే మహిళలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహపరిచారు. అనంతరం హాలులో ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేపట్టని అనేక పథకాలు అమలు చేస్తూ మహిళల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో డీపీఓ నర్మద, జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం, డోర్నకల్, కురవి ఎంపీపీలు బాలునాయక్, పద్మావతి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు హైమావతి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, నోడల్ అధికారి సుధాకర్, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నున్నా రమణ, సీడీపీఓలు శిరీష, ఎల్లమ్మ, ఎంపీడీఓ అపర్ణ, తహసీల్దారు స్వాతిబిందు, ఐకేపీ ఏపీఎం శంకర్ నాయక్, మండల సమైఖ్య అధ్యక్షులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భోజనాల వద్ద తోపులాట..

నియోజకవర్గస్థాయి వేడుకలకు మహిళలతో పాటు పురుషులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావడం, తక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో భోజనాల వద్ద తోపులాట జరిగింది. భోజనం ప్లేట్లు, తాగునీటి కోసం మహిళలు ఎగబడ్డారు. పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు.



దోర్నకల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



పెద్దవంగర: కానిస్టేబుల్ లావణ్యను సత్కరిస్తున్న మంత్రి దయాకర్‌రావు, అధికారులు



మహబూబాబాద్ అర్బన్: మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న కళాశాల బృందం



మరిపెడ రూరల్: అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

వెనుక వరుసలో మహిళలు..

వేదికపై మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులు వెనుక వరుసకే పరిమితమయ్యారు. మహిళా సంక్షేమ దినోత్సవం రోజున వేదికపై పురుషులు ముందు వరుసలో కూర్చుని మహిళలను వెనుక వరుసలో కూర్చోబెట్టడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, అన్ని రంగాల్లో రాణించాలని మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఇమాముద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహించి మహిళ అధ్యాపక, ఉద్యోగులను కళాశాల బృందం సన్మానించింది.

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా సంపూర్ణ

మరిపెడ రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డోర్నకల్ నియోజక వర్గ ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన బెస్త సంపూర్ణ ఎంపికైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆమెకు మెమోంటో అందజేసి శాలువాతో సత్కరించారు.

కానిస్టేబుల్ లావణ్యకు సత్కారం

పెద్దవంగర: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తొర్రూరులో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో పలు రంగాల ఉత్తమ మహిళా ఉద్యోగులను సత్కరించారు. పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జిలుకర లావణ్య ఉత్తమ మహిళా పోలీస్‌గా ఎంపిక కాగా ఆమెను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు, ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్‌రావు, కలెక్టర్లు ప్రావీణ్య, శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌ల సమక్షంలో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

గుడిసెల కూల్చివేతపై రాస్తారోకో



గార్ల: రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

గార్ల: కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చివేయడాన్ని నిరసిస్తూ మంగళవారం గార్లలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిచారు. రాస్తారోకోను ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయం సమీపంలో కొన్ని నెలలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే, ప్రభుత్వ అధికారులు పోలీసుల సహకారంతో పేదల గుడిసెలను కూల్చివేయడం దారుణం అన్నారు. తక్షణమే అధికారులు గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కవిత, గిరిప్రసాద్, అలువాల సత్యవతి, పెద్దవెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

గుడిసెలను కూల్చేయడం దారుణం

నెల్లికుదురు: సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ప్రభుత్వ అధికారులు కూల్చి వేయడం దారుణమని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఆయన మాట్లాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని, లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యా.. పింఛన్ ఇప్పించండి



సర్టిఫికెట్ చూపిస్తున్న బాధితురాలు

మరిపెడ రూరల్: అయ్యా నాకు, నా కొడుకుకు చాలా ఏళ్లు గడిచిన పింఛన్ రావడం లేదని, పింఛన్ ఇప్పించాలని మండలంలోని పాంబండతండా గ్రామ పంచాయతీకి చెందిన గిరిజన వృద్ధురాలు మాలోతు గంసీ అధికారులను వేడుకుంది. ఈసందర్భంగా బాధితురాలు తన గోడును మంగళవారం విలేకరుల ఎదుట వెల్లబోసుకుంది. మండలంలోని పాంబండతండాకు చెందిన మాలోతు గంసీ భర్త మగ్త్య అనారోగ్యంతో మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. అయినప్పటికి మూడు సంత్సరాలుగా పింఛన్ ఇవ్వడం లేదని బాధితురాలు బోరున విలపించింది. అదేవిధంగా తన కొడుకు చెవులు పూర్తిగా వినపడవని, అతనికి 2014లోనే 71శాతం డిసబులిటీ కింద ప్రభుత్వం సదరన్ క్యాంపు సర్టిఫికెట్ జారీ చేసింది. స్థానిక గ్రామస్థాయి ఓ అధికారికి దరఖాస్తులతోపాటు రూ.500 ఇచ్చినట్లు బాధితురాలు ఆరోపించింది. అయిన నేటి వరకు తల్లికి, కొడుకు ఫించన్ రాకపోవడంతో బాధితరాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది. గతంలో తన భర్తకు మగ్త్యకు పింఛన్ వచ్చినట్లు తెలిపింది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఇప్పించాలని బాధిత గిరిజన వృద్ధురాలు వేడుకుంటుంది. ఈ విషయంపై ఈ గ్రామ కార్యదర్శి రవిని వివరణ కోరగా వారు వచ్చి అప్లికేషన్ చేసుకుంటే చేస్తాం.. వారు రానిది మనం బతిమిలాడి చేస్తామా.. అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు.

విజ్ఞానాన్ని పెంచేందుకే క్విజ్ పోటీలు



క్విజ్ పోటీల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెల్లికుదురు: రాష్ట్రంలోని యువకులు, మహిళలకు విజ్ఞానాన్ని పెంపొందించి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపేందుకే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటేషన్ బ్రోచర్ పోటీలను నిర్వహించి నియోజకవర్గంలో వంద మందికి బహుమతులను అందిస్తోందని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం క్విజ్ కాంపిటేషన్ పోటీల బ్రోచర్లను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలు దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. అనంతరం మండల కేంద్రంలో ఇటీవలే విద్యుదాఘాతంలో మృతి చెందిన యువకుడు తోట యశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రల్ల యాదవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు నాయకులు ప్రభాకర్, మహేందర్, యాకన్న, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అధికారికి తీవ్రగాయాలు

గూడూరు: ద్విచక్రవాహనంపై వెళ్తున్న గూడూరు రెవెన్యూ అధికారి (ఆర్ఐ) మల్లయ్యకు ఎదురుగా ఓ వ్యక్తి అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు ఢీకొని కిందపడగా తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని బొద్దుగొండ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. తహసీల్దార్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కొరివి గ్రామానికి చెందిన గుండెబోయిన మల్లయ్య గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని రాత్రి కురవికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, బొద్దుగొండ సమీపంలో రోడ్డు గుంతలుగా ఉండి, ఎదురుగా ఓ వ్యక్తి రావడంతో ప్రమాదవశాత్తు అతడిని ఢీకొనడంతో ఆర్ఐ మలయ్య కిందపడగా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు గూడూరు సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు. అదే విధంగా అడ్డుగా వచ్చిన వ్యక్తి తలకు తీవ్రగాయం అయినట్లు, ఇద్దరికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

విత్తనాలు సబ్సిడీపై అందించాలి



బయ్యారం: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బయ్యారం: వానాకాలంలో పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై రైతులకు అందించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనను ఉద్దేశించి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ మాట్లాడుతూ.. సీజన్ ప్రారంభంలోనే నకిలీ విత్తనాలు రైతులను భయపెడుతున్నాయని, ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చూడాలన్నారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, మురళీకృష్ణ, భిక్షం, నర్సింహా, వీరభద్రం, రవి, వెంకన్న, శ్రీనివాస్, భద్రయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

గార్ల: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో రాయితీపై అందించాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ వీరన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబూరావు, నాదేండ్ల శ్రీనివాస్, పాక వెంకన్న, గొని భద్రయ్య, గురువయ్య, గొని మల్లేష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

కొత్తగూడ: నకిలీ విత్తనాలు అరికట్టాలని ఏఐకేఎంఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ చందా నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగేందర్ మాట్లాడుతూ.. కొత్తగూడ, గంగారం మండలాల రైతులకు సరిపోను విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లో సబ్సిడీ ద్వారా సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిరాములు, సోమయ్య, నర్సక్క, సారయ్య, సాంబయ్యలు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



చిన్నగూడూరు: చెక్కును అధికారులకు అందిస్తున్న ఎమ్మెల్యే

చిన్నగూడూరు: రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లిలో పంట నష్ట పరిహారం నిధులకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే రెడ్యానాయక్ వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో 1761 మంది రైతులకు గాను రూ.1.65కోట్లు మండలాల వారీగా మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర కుమారి, నాయకులు యాదగిరి రెడ్డి, దేవేందర్, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభన్‌బాబు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే పూజలు

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనలో ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రవిచంద్ర, సర్పంచ్ కొమ్మినేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభను విజయవంతం చేయాలి



కురవి: మాట్లాడుతున్న నాయకులు

కురవి: ఈనెల 15 న ఖమ్మంలో నిర్వహించే బీజేపీ బహిరంగసభను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని నేరడలో ప్రియుడు మోసం చేయటంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని సాతర్ల భవ్య కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం ఈనెల 15న ఖమ్మం పట్టణంలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, పార్టీ అభ్యర్థి లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ధ్రువీకరణ పత్రాల జారీలో నిర్లక్ష్యం

మహబూబాబాద్: విద్యార్థులు కులం, ఆదాయం ఇతరత్రా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తీవ్ర ఆలస్యం చేస్తున్నారని అది సరికాదని వెంటనే ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తక్షణమే ఎక్కువ మంది సిబ్బందికి విధులు కేటాయించి అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోలోకేష్, వెంకటేష్, కాస్, రాంబాబు, హర్షవర్ధన్, పాల్గొన్నారు.

హామీలను మరిచిన ప్రభుత్వం

కేసముద్రం: డ్వాక్రా గ్రూపు మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూ నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఇస్లావత్ చందు, ఎండి.అయూబ్‌ఖాన్, చిదురాల వసంతరావు, నాగరాజు, తోట సుధాకర్ పాల్గొన్నారు.

చర్చనీయాంశంగా ఫ్లెక్సీల తొలగింపు

కేసముద్రం: కేసముద్రంస్టేషన్‌లో మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలుచోట్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కట్టిన ఫ్లెక్సీలను జీపీ సిబ్బంది తొలగించడం చర్చనీయాశంగా మారింది. ఈవిషయంపై కేసముద్రంస్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో నడుస్తున్న అధికారిక ప్రోగ్రాంకు తనను ప్రొటోకాల్ ప్రకారంగా అధికారులు ఆహ్వానించలేదన్నారు. పైగా ఫ్లెక్సీలు కట్టేందుకు పర్మిషన్ లేకపోవడంతో జీపీ సిబ్బంది తొలగించారన్నారు.

గెల్లు శ్రీనివాస్‌ను కలిసిన ప్రవీణ్‌నాయక్

మరిపెడ రూరల్: తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌ను మరిపెడ మండలం దంటకుంట్ల తండాకు చెందిన బీఆర్ఎస్‌వీ నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశాడు.

ఇన్‌చార్జ్‌గా తొర్రూరు వాసి

తొర్రూరు: తొర్రూరు వాసి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగుళ్ల అశోక్‌గౌడ్ నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు.

గంగమ్మతల్లి జాతర

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామంలో గంగమ్మతల్లి జాతర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మల్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్, మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుట్టయ్య, మొక్కులు చెల్లించుకున్నారు.

రైతులు ఆర్థికంగా బలపడాలి

గూడూరు: ప్రతీ రైతు వ్యవసాయంలో రాణిస్తూ ఆర్థికంగా బలపడాలని సర్పంచ్ ఈసం సంధ్యారాణి అన్నారు. మండలంలోని మట్టెవాడలో మంగళవారం వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రామ రైతులకు పలురకాల కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, యాకయ్య, కుమారస్వామి, పాష, సాంబయ్య, మహిళలు పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

నెహ్రూసెంటర్: మహిళా రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలో మంగళవారం దగ్ధం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు చైతన్య, నాయకులు కట్ల నాగరాజు, మాలోత్ శ్రీను, కొమ్ము సోమయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

నాటుకోళ్ల పంపిణీ

దంతాలపల్లి: హరిరాజ నాటుకోళ్ల పంపిణీతో మహిళలు అభివృద్ధి సాధించవచ్చని బాలవికాస సాంఘిక సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ కందునూరి సుకన్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోగల బాలవికాస భవనంలో ఆమె ప్రజల భాగస్వామ్యంతో హరిరాజ నాటుకోళ్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు ఇనుగాల శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని దేవస్థానం ఆవరణంలో మంగళవారం ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తొర్రూర్ డివిజన్ పరిధిలోని 32 సబ్‌స్టేషన్‌లలో ఏ ఒక్క సబ్‌స్టేషన్‌లో నలుగురు ఆపరేటర్లు చేయాల్సిన పనిని ఇద్దరితోనే వెట్టిచాకిరి చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సికేందర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పాషా పాల్గొన్నారు.

రైలెక్కిన జేసీబీ యంత్రాలు



దోర్నకల్ రైల్వే స్టేషన్ మీదుగా మంగళవారం గూడ్స్ రైలులో భారీ సంఖ్యలో జేసీబీ యంత్రాలు తరలివెళ్లాయి. హరియాణాలో తయారైన జేసీబీ యంత్రాలను బెంగళూర్‌కు తరలిస్తుండగా.. దోర్నకల్‌లో ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. - దోర్నకల్

మద్దతు ధర కల్పించడం హర్షణీయం



పెద్దవంగర: ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు మద్దతు ధర పెంచడం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమయ్య పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ఎకరాకు రూ. పదివేలు అందజేసి సబ్సిడీలు, రుణమాఫీని గాలికి వదిలేసిందన్నారు. 12 మెడికల్ కాలేజీలను మంజూరు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొచ్చు రమేష్, తలారి సోమయ్య, ఆనంద్, శంకర్, భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.